# వారెవ్వా.. వీరాయపల్లి!



సుందరంగా మారిన పాఠశాల భవనం



గిడ్డంగుల శాఖ ద్వారా నిర్మించిన గోదాంలు

- **అభివృద్ధిలో ఆదర్శంగా మారిన గ్రామం**
- **సీసీరోడ్లు, వైకుంఠధామం, నూతన పాఠశాల భవనం నిర్మాణం**
- **నర్సరీ ఏర్పాటుతో పరుచుకున్న పచ్చదనం**



వైకుంఠధామం

పెద్దమందడి, అక్టోబర్ 25: మండలంలోని వీరాయి పల్లి అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తోంది. గ్రామంలో మొత్తం 2.2 కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించారు. 1.7 కిలో మీటర్ ఓపెన్ డ్రైనేజీ, 180 మీటర్లు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించారు. ఇటీవల నూతన పంచాయతీరాజ్ చట్టం ద్వా రా గ్రామానికి ట్రాక్టర్ మంజురైంది. గ్రామ పంచాయతీకి నలుగురు సిబ్బంది ఉన్నారు. గతంలో గ్రామంలో సీసీ రో డ్లు లేక రోడ్లన్నీ బురదమయంగా ఉండేవి. వర్షాకాలం వస్తే రోడ్లపై నడవడానికి ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారు. ప్రస్తు తం గ్రామంలో సీసీ రోడ్లు , డ్రైనేజీలు నిర్మించుకో వడం ద్వారా కొత్తకళ వచ్చింది. రోగానబారిన పడే వారి సంఖ్య తగ్గింది. గ్రామంలో పల్లె ప్రకృతి వనాన్ని గ్రామ సమీ పంలో ఏర్పాటు చేశారు. పల్లె ప్రకృతివనంలో రెండువేల మొక్కలు పెంచుతున్నారు. హరితహారం మొక్కలు నాటే కార్యక్రమంలో గ్రామంలో 2022-23 సంవత్సరంలో 5వేల మొక్కలు పెంచారు. ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడీ భవ నం 1, డంపింగ్‌యార్డు, శ్మశానవాటిక, ఆరోగ్య కేంద్రం, పల్లె ప్రకృతి వనం, తెలంగాణ క్రీడా ప్రాంగణం, మహిళ సమాఖ్య భవనాలను కొత్తగా నిర్మించారు.

**ఆదుకున్న ప్రభుత్వ పథకాలు**

స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజ న్‌రెడ్డి పెద్దమందడి మండలానికి కేఎల్ఐ నీటిని తీసుకురా వడంతో బీడు భూములన్నీ పంటలతో కళకళలాడుతు న్నాయి. సాగునీరు లేక గతంలో బతుకుదెరువు కోసం వల సలు వెళ్లిన వా రంతా నేడు స్థానికంగా ఉంటూ పనులు చేసుకుంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబీమా గ్రామం లోని 294మంది రైతులకు అందుతోంది. అలాగే రైతు బంధు పథకంలో 428 మంది రైతులకు రూ.3,1,30,894 లు ప్రతి ఏడాది రెండు పంటలకు పెట్టుబడి సాయం అందు తోంది. గ్రామంలో దురదృష్టవశాత్తు మరణించిన ఏడుగురు రైతు కుటుంబాలకు రైతుబీమా ద్వారా ఒక్కొక్కరి కుటుం బానికి రూ.5లక్షల చొప్పున ప్రభుత్వం అందజేసింది. మిషన్ కాకతీయ ద్వారా గ్రామ ఊరకుంట, రేవులకుంట, కోమటికుంటను పునరుద్ధరించారు. దీంతో భూగర్భజ లాలు పెరిగి ఎత్తు ప్రదేశాల్లో ఉన్న బోరుబావుల నుంచి సైతం పుష్కలంగా నీళ్లు వస్తున్నాయి.గ్రామంలో 32 మందికి గొర్రెలను యూనిట్ల వారిగా మొదటి విడతలో పంపిణీ చేశారు. ఒక్కో యూనిట్‌లో 20 గొర్రెలు, ఒక పొట్టే లును అందజేశారు. వాటిద్వారా యాదవులు జీవనోపాధి పొందుతున్నారు. అలాగే గ్రామంలో కల్యాణలక్ష్మి పథకం ప్రవేశపెట్టిన నాటి నుండి నేటి వరకు వీరాయపల్లి గ్రామంలో మొత్తం 46 మంది లబ్ధిదారులకు సహాయం అందింది. మొత్తం రూ.41.08 లక్షలు ప్రభుత్వం అందజేసింది.

గ్రామంలో రెండోవిడత కంటి వెలుగు కార్యక్ర మంలో 762 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 148 మందికి రీడింగ్ గ్లాసెస్ అందించారు. మరో 90 మందికి ఆర్డర్ చేసి నేరుగా ఇండ్ల వద్దకే కళ్లద్దాలు అందజేశారు. అదేవిధంగా ఆరుగురు గర్భిణులు, బాలింతలకు న్యూట్రిషన్ కిట్లు అందిస్తున్నారు. అలాగే గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరం జన్‌రెడ్డి చొరవతో రూ.8.97 కోట్లతో గిడ్డంగుల సంస్థ ద్వారా గ్రామంలో 8,700 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములను నిర్మించి ప్రారంభించారు. అదేవిధంగా వన పర్తి జిల్లా ప్రాంతంలో అత్యధికంగా వేరుశనగ పంటలను సాగుచేస్తుండడంతో వీరాయపల్లి గ్రామ సమీపంలో వేరుశ నగ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు మంత్రి నిరం జన్‌రెడ్డి ప్రభుత్వ స్థలాలను ఏర్పాటు చేసి, కేంద్రాన్ని మంజూరు చేయించారు. అనుమతుల కోసం కేంద్ర ప్రభు త్వానికి నివేదికను పంపించినట్లు అధికారులు చెప్పారు.

**మన ఊరు-మన బడి....**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ బడుల బలోపేతా నికి మన ఊరు-మన బడి కార్యక్రమాన్ని చేపట్టింది. అందులో పాఠశాలల్లో మౌలిక వసతులు, నూతన తరగతి గదులు, ప్రహరీ, బెంచీలు తదితర వాటిని ఏర్పాటు చేస్తు న్నారు. దీంతో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు మారుతుండడంతో ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు సంఖ్య పెరుగుతుంది. అందులో భాగంగానే మండలంలోని వీరాయపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను ఎంపిక చేసి సుందరంగా తీర్చిదిద్దారు.

### బడి రూపు మారింది..



గతంలో ప్రాథమికోన్నత పాఠశాల భవనం శిథిలావస్థ స్థితిలో ఉండేది. ప్రస్తుతం మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా మర మ్మతులు చేశారు. భవనానికి రంగులు వేయించారు. విద్యార్థుల కోసం ఫ్యాన్లు, లైట్లు, బెంచీలు, ఇతర మౌలిక వసతులు కల్పించారు. కార్పొరేట్ పాఠశాల మాదిరిగా తయారైంది. దీంతో గ్రామస్తులు తమ పిల్లలను ఈ పాఠశాలలో చేర్పించేందుకు ముందుకొస్తున్నారు.

**- పుల్లారెడ్డి హెచ్ఎం, ప్రాథమికోన్నత పాఠశాల**

### ఎంతో అభివృద్ధి అయ్యింది..



ఎన్నో ఏళ్ల నుంచి రాజకీయాలు చేస్తున్నాం.. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఏం కావాలో అడగకముందే ఏర్పాటు చేస్తోంది. సీఎం కేసీఆర్ మనకు ముఖ్యమంత్రిగా ఉండడం ప్రజల అదృష్టం. వనపర్తి నియోజకవర్గాన్ని సీఎం కేసీఆర్ సహకారంతో మంత్రి నిరంజన్‌రెడ్డి అభివృద్ధిపథంలో నడిపిస్తున్నాడు. ప్రజల కోసం పరితపిస్తున్న నాయకుడు ఎమ్మెల్యేగా ఉండడం నియోజక వర్గ ప్రజల అదృష్టం. సీఎం కేసీఆర్‌కు, మంత్రి నిరంజన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు.

**- రాజప్రకాశ్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు, వీరాయపల్లి**

# బీఆర్ఎస్‌తోనే అభి వృద్ధి

శ్రీరంగాపురం, అక్టోబర్ 25 : మండలంలోని వెంకటా పూర్ గ్రామంలో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగుతు న్నది. బీఆర్ఎస్ యువ నాయకుడు వెంకటేష్ బుధవారం మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచారంలో భాగంగా సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలోని అంశాలు, సంక్షేమ పథకాలను వివరిస్తూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసేలా ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. పదేళ్ల కిందట తెలంగాణలో కరెంట్, సాగునీటి, తాగునీటి కోసం అవస్థలు పడేనాటి నుంచి నేడు ఉచిత 24గంటల కరెంట్, పుష్కలంగా సాగు, తాగునీరు అందించే విధంగా సీఎం కేసీఆర్ పనితీరు ఉందన్నారు. మరోసారి మండ లంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ మెజార్టీ ఇచ్చి సింగిరెడ్డి నిరం జన్‌రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్య కర్తలు, నాయకులు పాల్గొన్నారు.



వెంకటపూర్ గ్రామంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



రాంపురంలో ప్రచారం చేస్తున్న కార్యకర్తలు

## కొనసాగుతున్న ఎన్నికల ప్రచారం

పెబ్బేరు, అక్టోబర్ 25 : పెబ్బేరు మండలంలో బీఆర్ఎస్ ఎన్ని కల ప్రచారం జోరందుకున్నది. గ్రామగ్రామాన కార్యకర్తలు, నాయకులు వీధుల్లో తిరుగుతూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. మంత్రి నిరంజన్‌రెడ్డిని రెండోసారి ఎమ్మెల్యేగా గెలి పించాలని కోరుతూ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు. ఆయా గ్రా మాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు బాధ్యతలు తీసుకొని ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

## వాహనాల తనిఖీలు



తనిఖీ చేస్తున్న సీఆర్పీఎఫ్ బలగాలు, పోలీస్ సిబ్బంది

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 25 : రానున్న అసెంబ్లీ ఎన్నికల నేప థ్యంలో బుధవారం సాయంత్రం మండలకేంద్రంలో సీఆర్పీఎఫ్ బలగాలు, పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టారు. ఎన్ని కల సంఘం, జిల్లా పోలీస్ అధికా రుల ఆదేశాల మేరకు కార్లు, బైక్‌లు తదితర వాహనాలను తనిఖీ చేసినట్లు ఎస్సై శ్రీహరి తెలి పారు. మద్యం, డబ్బును అక్రమంగా తరలిస్తే వాహనాలను సీజ్ చేయ డంతో పాటు కేసులు నమోదు చేస్తామని, ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే కఠిన చర్య లు తప్పవని ఎస్సై హెచ్చరించారు. తనిఖీలు చేపట్టిన వారిలో సీఆర్పీఎఫ్ బలగా లు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



దొడ్డి కాశన్న మృతదేహానికి నివాళులర్పిస్తున్న ప్రమోద్‌రెడ్డి

గోపాల్‌పేట,అక్టోబర్ 25 : మండలంలోని నాగపూర్ గ్రామా నికి చెందిన దొడ్డి కాశన్న బుధవారం ఉదయం గుండెపోటుతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త ప్రమోద్‌రెడ్డి మృతుడి నివాసానికి వెళ్లి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళ్లుర్పించారు. బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని, ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఆయన వెంట జెడ్పీటీసీ భీమయ్య, వైస్ ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీశైలం తదితర బీఆర్ఎస్ మండల నాయకులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పెబ్బేరు, అక్టోబర్ 25: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన ఘటన పెబ్బేరు మండలం రంగాపురం వద్ద చోటుచేసుకున్నది. ఎస్సై జగదీశ్వర్ కథనం ప్రకారం.. రంగాపురం గ్రామానికి చెందిన కటికల బీచుపల్లి (32) మంగళవారం సాయంత్రం తన పొలం నుంచి తిరిగి వస్తున్న క్రమంలో బైక్ అదుపు తప్పి చెట్టుకు ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. బుధవారం ఉదయం అతని బంధువు నర్సింహ ఘటనా స్థలంలో చూడగా అప్పటికే బీచుపల్లి మృతి చెంది ఉన్నాడు.. విషయం భార్య కృష్ణవేణికి తెలుపడంతో ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.